**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.11.10.2018.**

# స్థల వివాదం నేపథ్యంలో మేనత్తను కొట్టిన కేసులో నిందితునికి జైలు శిక్ష మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.247/2016 సెక్షన్ 326, 509 రెడ్ విత్ 34 ఐ.పి.సి** కేసులో నిందితుడైన విజయవాడ, జక్కంపూడికి చెందిన కలపాల జిమ్ బాబు(26)పై నేరం రుజువైనందున ది.11.10.2018న చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు నిందితునకు సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఫిర్యాది దారురాలైన జక్కంపూడి గ్రామానికి చెందిన మాడుగుల వైదేవమ్మ(40) అను అమెకు తన మామగారు ఇచ్చి స్థలంలో పిచ్చి మొక్కలు పీకుతుండగా తన మేనల్లుడు అయిన పై నిందితుడు ది.04.07.2016న సాయంత్రం 5 గంటల సమయంలో తనను పై నిందితుడు సదరు స్థలం తనదని ఇనుప పలుగుతా దేడి చేసి కుడిచేతిపైన కొట్టి గాయపరచడం జరిగింది.

ఈ క్రమంలో ఫిర్యాది దారురాలైన మాడుగుల వైదేవమ్మ(40) ఇచ్చిన ఫిర్యారు మేరకు టూటౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ.కె.సుబ్బారావు గారు కేసు నమోదు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా దాడిచేసిన విజయవాడ, జక్కంపూడికి చెందిన కలపాల జిమ్ బాబు(26)ను ది.12.07.2016న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ప్రాసిక్యూషన్ తరపున ఏపిపి కుమారి వై.సత్యవాణి గారి వాదనలు వినిపించగా విజయవాడ, జక్కంపూడికి చెందిన కలపాల జిమ్ బాబు(26)పై నేరం రుజువు కావడంతో చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీ జి.భూపాల్ రెడ్డి గారు, ది.11.10.18న నిందితునకు సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---